RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి47 పేజీలు 04 శుక్రవారం 01 ఆగస్టు 2025



## పరామర్శల పేరుతో బలప్రదర్శనలు

మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ ముఖ్యమంత్రి జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హెూంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు



# 3 నెలలే డెడ్‌లైన్..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది.అనర్హత పిటిషన్లపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.





## రేపే అన్నదాత సుఖీభవ

మన సాక్షి గొంతుక డెస్క్ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు ఈ నెల 2న రైతుల ఖాతాల్లో జమకానున్నాయని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలను భాగస్వామం చేయాలి. రాష్ట్రంలో 46.85 లక్షల రైతులను అర్హులుగా గుర్తించాం.. వీరందరికీ అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2 వేలు ఖాతాల్లో జమవుతాయి.’ అని తెలిపారు.



## తెలంగాణకు ఒక నీతి.ఆంధ్రకు మరో నీతా?:

మన సాక్షి గొంతుక డెస్క్ బనకచర్లప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భూభాగంపైనే ప్రతిపాదించబడిందని, ‘అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? తెలంగాణకు ఒక నీతిఆంధ్రకు మరో నీతా?’ అని ఎపి మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ ప్రశ్నించారురెగ్యులేటరీ కమిటీ అనుమతి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా నిర్మించారని ప్రశ్నించారు. కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు

## కాంగ్రెస్ పాదయాత్ర షురూ..

మన సాక్షి గొంతుక డెస్క్ రంగారెడ్డి జిల్లా పరిగిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం (ఆగస్టు 01) ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు.



## లోగో డిజైన్ చేసేందుకు ఆహ్వానం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ-నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్’ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌కు లోగో తయారు చేసేందుకు ఆసక్తి గల విద్యార్థులు, ఆర్టిస్టులు, డిజైనర్లు, ప్రజల నుంచి ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు గవర్నర్ కార్యాలయం తెలిపింది.

## ఆగస్టు 29నుంచి ప్రో కబడ్డీ లీగ్..




మన సాక్షి గొంతుక డెస్క్ కబడ్డీ అభిమానులకు గుడ్ న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. ఈసారి ఈ మెగా టోర్నమెంట్ నాలుగు ప్రధాన నగరాల్లో కబడ్డీ ప్రియులకు అసలైన మజాను అందించబోతోంది.ఆగస్టు 29న ప్రారంభమయ్యే ఈ లీగ్‌కు వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ముఖ్యంగా, దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పీకేఎల్ తిరిగి వైజాగ్‌కు రావడం విశేషం.

## గొప్ప మనసు చాటుకున్న సోనూసూద్

మన సాక్షి గొంతుక డెస్క్ పండుటాకుల కోసం ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాడీ హ్యాండ్సమ్ యాక్టర్. ఇందులో సుమారు 500 మంది వృద్దులకు ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపాడు. అనాథలైన వృద్ధులకు ప్రేమతో కూడిన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నాడు సోనూసూద్. వృద్ధులకు ఆశ్రయం, వైద్య సదుపాయాలు, పోషకాహారం తదితర సదుపాయాలు కల్పించేలా ఈ వృద్ధాశ్రమాన్నిఏర్పాటు చేస్తున్నట్లు ఈ రియల్ హీరో తెలిపాడు.



# స్థానిక సంస్థ ల్లోవికలాంగులకు ప్రతి నిద్యం కల్పించాలి...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 31(మన సాక్షి గొంతుక ):రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ప్రతినిధ్యం కల్పించాలని నగర్ కర్నూల్ జిల్లా చార కొండా మండలఎంపీ డి వో గారికి వికలాంగుల ప్రతినిధ్య సాధన సమితి బృదం వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఛాతిస్గ్ డ్ రాజస్థాన్ తమిళనాడు రాష్టాల్లో మాదిరిగా ప్రతి నిద్యం కల్పించే విదంగా రాష్ట్ర ప్రభుత్వనీకి సిపార్స్ చెయ్యాలని ఎంపీ డి వో గారిని స్థానిక సంస్థ ల ప్రతి నిద్య సాధన కమిటీ చా రగొండ ప్రతి నిది బృదం కలిసి వినతి పత్రాన్ని అందజేసింది ఈ వినతి పత్రం లో గ్రామ పంచాయతీ లు మండల్ పరిషత్ లు జిల్లా పరిషత్ లలో నామినేటెడ్ సభ్యులు గా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేసింది పాలన వ్యవస్థ లో వికలాంగుల కు ప్రతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధి కి అవసరం ఐనా సంక్షేమ కార్యక్రమాలు సమర్థ వంతంగా అమలావుతాయని స్థానిక సంస్థ ల్లో వికలాంగులు పాలన వ్యవస్థ లో భాగస్వామ్యం కావడం వల్ల తమ సమస్య లు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ల ఎన్నికలు నిర్వహణా కు సన్నద్ధం అవుతున్న సందర్భంలో తక్షణమే నిర్ణయం తీసుకోని నామినేటెడ్ ద్వారా వికలాంగుల ను నియమించే విదంగా ప్రభుత్వానికి సిపార్స్ చెయ్యాలని సాధన కమిటీ సభ్యులు ఎం పి డి వో గారిని కోరింది. కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శికావలి వెంకటయ్య నాయకులు శేఖర్ సైదులు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హక్కుల కమిషన్ చైర్మన్ ను కలిసిన ఎన్ పి ఆర్ డీ ఇండియా నాయకులు...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 31 మన సాక్షి గొంతుక :) జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన భాగంగా వివిధ సంఘాలు సంస్థలతో మర్రి చెన్నారెడ్డి మానవనుల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో %ూజ×ూ% స్పైనల్ కార్డు ఆఫ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాన్ ఎన్ పి ఆర్డీ ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ గారు రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ గారు ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్నలు అధికారికంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వికలాంగులహక్కులకు సంబంధించిన అనేక విషయాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం రాష్ట్ర చైర్మన్ సమిమ్ అక్తర్ దృష్టికి%ూజ×ూ చీ=ణ ×చీణ×ూ% సంగం ప్రతినిధులు వెళ్లారు తీవ్ర వైకల్యం ఉన్న వికలాంగులు దేశంలో అత్యంత నిర్లక్ష్యం చేయకండి వీరి సహాయానికి ప్రత్యేకంగా ఒక మనిషి అవసరం ఉంటుందని వీరికి రూపాయలు 15 వేల పెన్షన్ ఇచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు రాష్ట్రంలో అనేక ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు లేవని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి ర్యాంపు లేని విషయం నేషనల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు పార్లమెంట్ ఆమోదించిన ఆర్ పి డబ్ల్యు ఓ చట్టం 2016 ప్రకారం 40 శాతం వైకల్యం ఉంటే అన్ని సంక్షేమ పథకాలు అర్హులని కానీ కేంద్ర పథకాల్లో పింఛన్ మరియు బ్యాటరీ సైకిల్స్కు 80% వైకల్యం ఉంటే ఇవ్వడం అన్యాయమని చట్టాన్ని ఉల్లంఘించడమే అని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని కోరారు వికలాంగులకు రాజకీయ ఆర్థిక వైద్య సామాజిక హక్కులు సమగ్రంగా అమలు కాకపోవడం మానవ హక్కుల క్రింద చూడాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి..

ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 31 మనసాక్షి గొంతుక రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికలలో రాజస్థాన్ తమిళనాడు ఛాతిస్గ్ డ్ రాష్ట్ర ల్లో మాదిరిగా



వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విదంగా ప్రభుత్వానికి సిపార్స్ చెయ్యాలని పానగల్ మండల్ డీ ప్యూటీ ఎం ఆర్ వో అశోక్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ వినతి పత్రం లో గ్రామపంచాయతీ లు మండల్ పరిషత్ లు జిల్లా పరిషత్ లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేసింది పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగులకు అవసరం అయినా సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని స్థానిక సంస్థలలో వికలాంగుల పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం పెన్షన్ లు కోటా ప్రకారం అందుతాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్న సందర్భంలో తక్షణమే నిర్ణయం తీసుకొని నామినేటెడ్ద్వారా వికలాంగులను నియమించాలని కోరింది క్రమంలో జిల్లా అధ్యక్షుడు మధు అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ మహేశ్వరి సుశీల రాంలీ గోవిందమ్మ పాన్గల్ మండల అధ్యక్షురాలు సుందరమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 26,వేలు ఇవ్వాలి

## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి




మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//రామగుండం కార్పోరేషన్ ఏరియా.పని గంటల పెంపును రద్దు చేయాలి. టి. యు.సి. ఐ.ధర్నాలో నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్ డిమాండ్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, . టి. యు. సి ఐరాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనకై గోదావరిఖని సహాయకార్మిక శాఖ అధికారి కార్యాలయము ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సహాయ కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగినధర్నాలో టి.యు. సి ఐపెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాల జీవోలను సవరిస్తామని ప్రకటించింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చేయించింది పైగా 18 నెలల,తర్వాత కార్మిక శాఖ మంత్రి నియమించింది దీనిని బట్టి కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు షెడ్యూల్ జీవొలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించి విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది అయితే కాంగ్రెస్ అధికారం వచ్చాక వీడియోను జత చేసి కనీస వేతనం ప్రకటించింది. కానీ 10 సంవత్సరాల కాలంలో పెరిగిన ధరలు ఇతర సమస్యలను పరిగణలోకి తీసుకోకుండా మొక్కుబడిగా ప్రభుత్వ జీవోలను విడుదల చేసింది. అవుట్ సోర్స్ ఉద్యోగులను ఏజెన్సీల, దోపిడికి గురిచేసింది. గతం కంటే గ్రామపంచాయతీ హాస్పిటల్, కేజీబీవీ తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగైదు నెలలైనా జీతాలు చెల్లించకుండా గోసపెడుతున్న పరిస్థితి ఉంది. అన్ని నెలలు జీతాలు లేకుండా కార్మికులు ఎలా పనిచేస్తారని అవగాహన లేకుండా ప్రభుత్వం ఉండడం సోచ నీయమన్నారు.ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శంకర్, పి నాగభూషణం, జిల్లా సహాయ కార్యదర్శి బుసిపాక దేవయ్య, గూడూరి వైకుంఠం, కల్వల రాజమల్లు జిల్లా నాయకులు చిలుక రాజు, ధర్మాజీ నరసయ్య, రాజన్న, నాని,లతోపాటు తదితరులు పాల్గొన్నారు



# ఆరేళ్ల నిరీక్షణకు తెర!

### కన్నీటితో ఎక్స్‌గ్రేషియా అందుకున్న తల్లి

### విద్యుత్ షాక్‌తో కుమారుడి మృతి %–% యాభై వేల పరిహారం

### న్యాయం సాధనలో ఎమ్మెల్యే శంకర్, మంకాల శ్రీశైలం కీలక పాత్ర

షాద్‌నగర్, జూలై 31 (ప్రజా గొంతుక ప్రతినిధి):ఆరు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ%ొ% ఎట్టకేలకు ముగిసింది.కుమారుడిని విద్యుత్ షాక్‌తో కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మగ్గిన పాతిమా బేగం కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం చేరింది. రూ.50,000 ఎక్స్‌గ్రేషియా చెక్కును నేడు అందజేయగా, ఆ తల్లి కన్నీటితో ఊరట పొందింది.వివరాల్లోకి వెళితే.చేగూరు గ్రామానికి చెందిన అజ్మత్ (2019 మే 24)న విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆ రోజు నుంచి ఈరోజు దాకా పరిహారం కోసం కుటుంబం అధికారుల వద్ద తిరుగుతూ వచ్చింది. ప్రతి అడుగులోనూ నిరీక్షణ, బాధ%ొ% కానీ న్యాయం మాత్రం ఆలస్యంగా లభించింది.ఈ పరిహారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో సాధ్యమైంది. ఆయన పర్యవేక్షణలో విద్యుత్ శాఖ జోనల్, సర్కిల్ అధికారులు, డీఈ శ్యాంసుందర్ రెడ్డి, ఏడీ రవీందర్ సహకరించారు. ముఖ్యంగా మంకాల శ్రీశైలం ఈ ప్రక్రియను వేగవంతం చేసి చెక్కును బాధితురాలికి అందజేయడంలో కీలక పాత్ర పోషించారు.చెక్కు అందుకున్న పాతిమా బేగం భావోద్వేగంతో మాట్లాడుతూ..నా కొడుకు తిరిగి రాడు%ొ% కానీ ఈ సహాయం మా కుటుంబానికి కొంత భరోసా. ఈ కృతజ్ఞత జీవితాంతం మర్చిపోను," అని కన్నీరు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు జంగ నర్సిమ, హరినాథ్ రెడ్డి, చెన్నయ్య, బాలరాజ్, మంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయడంతో బాధిత కుటుంబానికి చివరికి న్యాయం జరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# బాచుపల్లి లో కుటుంబ కలహాలతో భార్య భర్తలు ఆత్మహత్య...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 31 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనీ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మిథిలా నగర్ లో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో భార్య దుర్గా రాగిణి బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. బార్య ఆత్మహత్య తో కలత చెందిన భర్త శ్రీనివాసులు సైతం గురువారం ఉదయం ఆత్మ హత్య చేసుకున్నాడు. దుర్గారాగిణి శ్రీనివాసులకు 2019లో వివాహం జరిగిందని గత పది రోజుల నుండి భార్యాభర్త ల మధ్య గొడవలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేశారు. బుధవారం రాత్రి చాలా పెద్ద గొడవ జరిగిందని దీంతో మనస్తాపం చెందిన దుర్గారాగిణి ఆత్మహత్య చేసుకోగా మనస్థాపానికి గురైనా శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకున్నాడని మిథిలానగర్ వాసులు పోలీసులకు తెలియజేశారు. ఈ కేసుకు సంబంధించి బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.



# ప్రాథమిక కేంద్రాల్లో టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 31 హైదరాబాద్ జిల్లాలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాలకు టెండర్ ప్రక్రియ సత్వరమే చేపట్టి వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ హరి చందన ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టరేట్లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ హరి చందన మాట్లాడుతూ ఖైరతాబాద్ లో 6 చార్మినార్ లో 4 కంటోన్మెంట్ లో 4 మొత్తం కలుపుకొని 14 యూ పి హెచ్ సి నిర్మాణాలు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఆధ్యాత్మికత వికసించేది ఆలయాల అభివృద్ధితోనే!

## కుందారం తండా వీరాంజనేయస్వామి ఆలయానికి రూ.2.50 లక్షల విరాళం

## దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా" సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





మన సాక్షి గొంతుక. జులై 31(షాద్ నగర్)వెల్దండలోని,"దేవాలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుంది" అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.వెల్దండ మండలంలోని కుందారం తండా వీరాంజనేయస్వామి ఆలయంలో జరిగిన విగ్రహ. ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఆయన స్వామివారి దర్శనం చేసి తీర్థప్రసాదం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూఆధ్యాత్మికత నిలవాలంటే ఆలయాలు అభివృద్ధి చెందాలి. ఎక్కడైనా ఆలయ నిర్మాణం, అభివృద్ధి కోసం పిలిస్తే ఎల్లప్పుడూ సహాయం అందిస్తా" అని పేర్కొన్నారు.మొత్తం రూ.2,50,000 విరాళంలో భాగంగా, గత పర్యటనలో మొదటి విడత రూ.1,00,000 చెక్కు అందించగా, ఈ రోజు రెండో విడత రూ.1,50,000 చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు"వీరాంజనేయస్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలి" అని కోరుకున్నారు.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము సహాయం కోరగానే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే రూ.2.50 లక్షలతో మా ఆలయ నిర్మాణానికి తోడ్పాటునిచ్చారు. తండా ప్రజల తరపున కృతజ్ఞతలు" అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు..మాజీ ఎంపీటీసీ గన్య నాయక్, మాజీ సర్పంచ్లు సవేందర్, లోక్య నాయక్, కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య, లోకేష్, సొమ్లా, శంకర్, నవీన్, సురేష్, ప్రవీణ్, మహేష్ నాయక్ తదితరులు.

# ఆగస్టు 13 న హైదరాబాద్ లో చేయూత

# పెన్షన్ దారుల మహాగర్జన



జులై 31 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండల కేంద్రం లో వికలాంగుల, వృద్ధుల,వితంతువుల,వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల చైతన్య మహాసభ జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పెన్షన్ దారులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 19 నెలల గడిచిందని తక్షణమే మానవీయ కోణం లో పెన్షన్ లు పెంచి పెన్షన్ దారుల సమస్యలు తీర్చాలని అన్నారు,నూతనంగా ప్రవేశ పెట్టిన పేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ లో కొందరికి ఐరిష్ పని చేయడం లేదని వారికి పెన్షన్ భట్వాడ సులభంగా జరిగేలా చూడాలని అన్నారు.ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో ఎల్ బీ స్టేడియం లో మహా గర్జనను నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్)మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి,వృద్ధుల సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ,మధు సూదన్ రెడ్డి, గీత కార్మిక,నేత కార్మిక ,వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య, పంజాల యశోద, సున్నం సోమయ్య, శ్రీనివాస్ చారి, ఎలిమినేటి చంద్రయ్య, ఎలిమినేటి యాదయ్య, రాగిరు లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ఊరికి పగలు పొట్టకి ఆకలి.!

శంషాబాద్ లేబర్ అడ్డా కూలీల వేదన చెలరేగింది
ఐదు రూపాయల భోజనం కూడా అందని పరిస్థితి
"వోట్ల కోసం మాయమాటలు%ొ% పాలనలో నిర్లక్ష్యమే!"
ఎయిర్పోర్ట్ హైవే రోడ్డుపై ధర్నాకు సిపిఐ సన్నాహాలు




శంషాబాద్, జూలై 31 (మన సాక్షి గొంతుక):రోజంతా కష్టపడి పనిచేసి పొట్ట నింపుకోవడమే పెద్ద సవాలుగా మారింది.శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద రోజువారీ కూలీలు ఆకలితో అలమటిస్తున్నారు.ఐదు రూపాయల భోజనం కోసం పలుమార్లు ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా స్పందన లేకపోవడంపై కార్మికులు మండిపడుతున్నారు."వోట్ల కోసం మాయమాటలు చెప్పిన నేతలు, ఇప్పుడు మమ్మల్ని మర్చిపోయారు.బతికేందుకు భోజనం గ్యారంటీ లేకుంటే మనల్ని మనుషులుగా పరిగణించడంలేదన్నమాట!"అని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలు ఇచ్చినా ఒక్క స్పందన రాలేదని వారు ఆరోపించారు.ఈ పరిస్థితిపై సిపిఐ నేతలు ముందుకు వచ్చి కార్మికులతో సమావేశమై ఉద్యమానికి రంగం సిద్ధం చేశారు.మండల కార్యదర్శి నర్రా గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గిలక రాజు, నరేష్ తదితరులు పాల్గొని,త్వరలో ఎయిర్పోర్ట్ హైవే రోడ్డుపై పెద్దఎత్తున ధర్నా చేపడతామని ప్రకటించారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఎదుటే నిరసన చేయాలి%ొ% మాటలతో కాదు,పోరాటంతోనే విజయం సాధించాలి!" అంటూ కార్మికులలో ఉద్యమ ఉవ్వెత్తు రేపారు.తదుపరి కార్యాచరణ ప్రణాళిక త్వరలో వెల్లడించనున్నట్లు సిపిఐ నేతలు తెలిపారు.



## జూబ్లీహిల్స్ తో పాటు పది నియోజకవర్గాలలో

# 3 నెలల్లో ఎన్నికలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 31 హైదరాబాద్ పార్టీ మారిన పది నియోజకవర్గాల ఎమ్మెల్యేల అనారత పిటిషన్ పై గురువారం సుప్రీంకోర్టు మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని తీర్పు నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది. దానం నాగేందర్ ఖైరతాబాద్ ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ గూడెం మైపాల్ పటాన్ చెరువు అరికెపూడి గాంధీ శేరి లింగంపల్లి యాదయ్య చేవెళ్ల తెల్లం వెంకట్రావు కడియం శ్రీహరి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పోచారం శ్రీనివాస్ రెడ్డి సంజయ్ కుమార్ నియోజకవర్గాలలో మూడు నెలల్లో ఉప ఎన్నిక అనివార్యంగా కనబడుతుంది. స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్ లో ఉంచరాదని కోర్టు స్పష్టం చేసింది. అనర్హులుగా కోర్టే ప్రకటించాలని పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలలో మూడు నెలల లోపు ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనారాత మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించారు కోర్టు తీర్పు కాఫీ ఇంకా చూడలేదని చూసిన తర్వాత స్పందిస్తానని ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసు ఇచ్చాం సుప్రీంకోర్టు ఆదేశాలపై న్యాయ నిపుణులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. కాగా ఈ విషయంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ ఉప ఎన్నికలు వస్తే వంద శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలుస్తామని గతంలో బిఆర్ఎస్ 25 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని ఇప్పుడు కేటీఆర్ సత్య హరిశ్చంద్రునిల మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. తలసాని సబితలకు మంత్రి పదవి ఇలా ఇచ్చారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.



## నూతన రేషన్ కార్డు పంపిణీకి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 31 హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు బాలం రాయి లోని న్యాప్స్ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం జరగనుంది. గురువారం రోజున కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ వివిధ అధికారులతో కలిసి రేపు జరగబోయే కార్యక్రమానికి ఏర్పాట్లను పరిశీలించారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పోలీస్ అధికారులతో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. కంటోన్మెంట్ వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుడు రేపు జరిగే కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఎమ్మెల్యే సూచించారు.

# శంషాబాద్ కూరగాయల మార్కెట్ బోనాలకు సబితా ఆహ్వానం

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం



శంషాబాద్/ప్రజా గొంతుకశంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ బోనాలు నేడు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా మార్కెట్ నిర్వాహకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డితో పాటురాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ పి. కార్తీక్ రెడ్డిలకు ఆహ్వానం అందజేశారు.సబితా ఇంద్రారెడ్డి శ్రీనగర్ కాలనీలోని నివాసంకు వెళ్లిన మార్కెట్ కమిటీ నూతన నిర్వాహకులు,బోనాల పండుగ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరారు.ఆషాఢ మాసంలో జరిగే బోనాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.కూరగాయల మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడు పల్లెమోని మహేందర్ మాట్లాడుతూ మా మార్కెట్ మొండాలన్నీ కోరిన మేరకు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా రావాలని కోరాం.మా బోనాలు ప్రతీ ఏడాది ఘనంగా జరుగుతాయి" అన్నారు.ఆహ్వానంలో పాల్గొన్న వారు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, చలివేంద్రి వెంకట్ రెడ్డి, గుంటి చరణ్, చిన్నగండు రాజేందర్ తదితరులు.

మన సాక్షి
గొంతుక

శుక్రవారం 01 ఆగస్టు 2025

# వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు పలు అంశాలు ప్రస్తావిస్తూ మాట్లాడారుబి గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సంతలో పశువులను కొన్నట్లు ఇతర పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తీసుకొని సీఎల్పీ నే విలీనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఆనాడు మీరు ఏం మాట్లాడారు?బి మీ విధానాలు నచ్చక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే తత్వం చూసి రైసింగ్ నెంబర్ వన్ తెలంగాణ అనే గొప్ప సంకల్పాన్ని తీసుకొని ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వము ఆలోచనలు నచ్చి ఎమ్మెల్యేలు పార్టీలో చేరితే తప్పా?బిమేము ఆనాడే చెప్పాము ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది అని కానీ అవి ఏమీ వినకుండా నానా యాగి చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది ప్రతిపక్ష పార్టీ నేతల తీరు అన్నారుసుప్రీంకోర్టు నిర్ణయంపై మా స్పీకర్ వారికి విధించిన గడువు లోగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము, దీనిపై రాద్ధాంతం చేయకుండా మీ ప్రతిపక్ష పాత్రను సరిగా పోషించండి అన్నారుబి ఆనాడు అధికారంలో ఉన్న నాడు ఆ నలుగురే మొత్తం నడిపించారు అధికారం పోయాక ఇప్పుడు ఇద్దరే నడిపిస్తున్నారు, మీరు ఎక్కడ అయినా చూడండి కేసీఆర్ కేటీఆర్ తప్ప ఎవరు కనిపించరు ఫోటోలలో ఫ్లెక్సీలలో మొన్న వరంగల్ సభలో కూడా ఆ ఇద్దరే మాట్లాడారు హరీష్ రావు ను కూడా పక్కకు నూకేస్తున్నారు , మీ ఇంట్లో గొడవను దోసుకున్న సొమ్ము పంపకాల్లో వచ్చిన గొడవలను దయచేసి మాకు మా తెలంగాణ ప్రజలకు అంటగట్టకండి అన్నారుబికవిత కు బీసీ ల పై అంత ప్రేమ ఉంటే మీ నాన్న ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఎందుకు చేయమని ధర్నా చేయలేదు అయినా ఇప్పుడు డిల్లీ లో ఉంది ఆ ఆర్డినెన్సు వెళ్ళి డిల్లీ లో చేయండి ఇక్కడ కాదు మీ డ్రామా లు అన్నారుబిఇగ ఈ బీజేపీ వాళ్ళు ప్రతి దానికి మేమే ఇస్తున్నాం అంటూ అంటున్నారు ఇక్కడ ఇచ్చిన సన్న బియ్యం మీరు పాలిస్తున్న ఎన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నారు? చెప్పాలి మీరేబి200 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు జరిగాయి ఆనాడు మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం ఇస్తే అడ్డగోలుగా వాగుతు మహిళలను కించపరిచారు ఇక ఆ మాటలు నేను చెప్పను కానీ ఇప్పుడు కేటీఆర్ మీరు ఏం మాట్లాడతారు?గత పది సంవత్సరాలలో నీళ్లు నియామకాలు నిధులు అన్ని మీ కుటుంబానికే పాయే, కానీ మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృదే లక్ష్యంగా పనిచేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నాము అన్నారు, అది ఓర్వలేకనే ఈ పస లేని ఆరోపణలు అన్నారుబిబిజెపి బిఆర్ఎస్ మిత్ర బంధం , కేటీఆర్ ప్రతీసారి ఢిల్లీ వెళ్ళినప్పుడు జరిపే చీకటి మంతనాలు మొన్న పక్క రాష్ట్రం ఎంపీ సీఎం రమేష్ మాటలతో బట్టబయలైంది తెలంగాణ ప్రజలు ఎప్పటికీ బీజేపీ బీఆర్ఎస్ లను నమ్మే పరిస్థితుల్లో లేరు అన్నారుబిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను వెలికి తీసేందుకు టి.పి.సి.సి.ఆధ్వర్యంలో కొనసాగుతున్న జనహిత పాదయాత్ర మరో కీలక దశకు చేరుకుంది. ఈ రోజు పరిగి నియోజకవర్గంలో జరిగిన పాదయాత్ర కార్యక్రమంలో ఎ.ఐ.సి.సి. ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య పాత్ర పోషించారుఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గ సమన్వయకర్తగా పాదయాత్రను విజయవంతంగా నిర్వహించారు పాదయాత్రలో భాగంగా స్థానిక గ్రామాల ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. యాత్ర ఆరంభ దశ నుంచే ప్రతి చర్యను సమర్థవంతంగా సమన్వయపరచడంలో రాజ్ ఠాకూర్ విశేష పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"జనహిత పాదయాత్ర అనేది ప్రజలతో నేరుగా మమేకమయ్యే గొప్ప వేదిక. రాష్ట్రంలో ప్రజల జీవితాలలో వచ్చిన కష్టాలను, రాష్ట్ర పాలకుల వైఫల్యాలను ప్రజలే ఉద్ఘాటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి కష్టాలకు పరిష్కారం చూపగలదన్న నమ్మకాన్ని ఈ యాత్ర ప్రజల్లో నాటుతోంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన నేతలు, స్థానిక నాయకులు, యువత, మహిళా శ్రేణులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు. పరిగిలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగుతుండగా, రాజ్ ఠాకూర్ సమన్వయంతో ప్రతిచోటా అద్భుత స్పందన కనిపించింది.ఈ పాదయాత్ర ద్వారా తెలంగాణ ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాడుతున్నదనే సంకేతం ప్రజల్లో బలంగా విరాజిల్లుతోంది.

# పథం.. పథం కలుపుదాం సైన్యమై కదం తొక్కుదాం!

ప్రజల వద్దకు కాంగ్రెస్ పరిగి ఛలో పాదయాత్రలో ఉత్సాహం

సంక్షేమాన్ని ఇంటింటికి చేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ నేతల పాదయాత్ర



శంషాబాద్, జూలై 31 మన// సాక్షి// గొంతుక// :కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా ఛలో పరిగి కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

పథం.. పథం కలుపుదాం సైన్యమై కదం తొక్కుదాం అనే నినాదాలతోకాంగ్రెస్ నేతలు ప్రజల మధ్య పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,శంషాబాద్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలోఅప్ప జంక్షన్ దగ్గర గణ స్వాగతం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలెపల్లి నరేందర్,బండ్లగూడ మేహర్ ప్రేమ గౌడ్, నర్సింగ్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు పాపిరెడ్డి,ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, కాలేదు నాగేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ హరికృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, తాజుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ దుర్గేష్,లింగం యాదవ్, గణేష్ నాయక్, మహిళా నాయకులు, ఎంపీటీసీ అశోక్, రమాదేవి, రవీందర్ నాయక్,డైరెక్టర్లు ప్రేమ్, మల్లేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, లక్ష్మణ్, విష్ణు, రఘు, బిర్లా కృష్ణ, గజ్జల కృష్ణ, యాదగిరి, నిరటి నరసింహ, మిట్టు గౌస్, విగ్నేష్, చందు యాదవ్, సంజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల వద్దకు కాంగ్రెస్ చేరుకుని, రాష్ట్రంలో సంక్షేమ పథకాల జెండాను ఎగరవేయడమే మా లక్ష్యం అని నేతలు నినాదాలు చేశారు.



# వసంత విహార్ ఫేజ్-1లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా ఉత్సాహం

బడంగ్‌పేట్, జూలై 31 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వసంత విహార్ ఫేజ్-1 కాలనీలోశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్టా మహొూత్సవం ఉత్సాహంగా జరగబోతోంది.ఈ సందర్భంగా మొదటి ఆహ్వాన పత్రికను మాజీ కార్పొరేటర్, బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ కుటుంబానికికాలనీ సభ్యులు అందజేశారు.పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి,అమడపురం రాజు గౌడ్, టి.మనీ, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, సాయిరాం, రోహిత్, కొండల్ రెడ్డి, వెంకట్, శ్రీశైలం, చారి, తిరుమలయ్య, రామ్ రెడ్డి, శేఖర్, సూర్యప్రకాశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన జమ్మన్న కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందించిన లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 31 విజయ భాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త, తన అభిమాని జమ్మన్న కుటుంబ సభ్యులను గురువారం కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పటల్ లో జల్లాపురం గ్రామ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి పరామర్శించారు.నిన్న జమ్మన్న అనారోగ్యంతో మృతి చెందాడు.ఇట్టి విషయం తెలుసుకున్న లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని మృతుడు జమ్మన్న కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.లక్కిరెడ్డి కర్ణసింహరెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ సామాజిక కార్యకర్త శాంతకుమార్ , బీచుపల్లి నాయుడు , రైతు సంఘం మద్దిలేటి , చిన్న కిష్టన్న , చందు , పెద్ద ఎల్లప్ప , బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.



# బస్సులపైన ప్రత్యేక తనిఖీలు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 31 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా:గత కొన్ని రోజులుగా గద్వాల జిల్లాలో ఆర్టీఏ అధికారులు సుడిగాలి పర్యటన చేస్తూ, ప్రవేట్ స్కూల్ బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్నారు ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్నారు గద్వాల జిల్లా ఆర్టీఏ అధికారులు.

అందులో భాగంగానే అల్లంపూర్ నియోజకవర్గం, ఐజా మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీలలో భాగంగా బస్సుల యొక్క ఫిట్నెస్, పర్మిషన్ డ్రైవర్లకు సంబంధించిన లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆర్టీఏ అధికారులు రాములు ఈ సందర్భంగా తెలిపారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 31 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు.మండలానికి మంజూరు అయిన 1658 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.67 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మీ చెక్కులను,18లక్షల 41 వేలు రూపాయల 65 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.రేషన్ కార్డ్ లు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని హామీ ఇచ్చారు.10సంవత్సరాల లో గత ప్రభుత్వం ఇవ్వనికొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.కొత్త రేషన్ కార్డులు షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు అందజేయడం ఆనందంగా ఉంది అన్నిమంత్రిఅన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగాచేసిన మరో గొప్ప అడుగు అని తెలిపారు. మండల కేంద్రంలో క్రీడ ప్రాంగణానికి 7 ఎకరాల స్థలానికి జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రెసిడెంట్ కాపీని యువతకు అందజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సత్య ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,డిఎస్ఓ జితేందర్ రెడ్డి,మండల తహసిల్దార్ వరంధన్,ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ఎల్ పి మధ్య విద్య పరిశ్రమ భాగస్వామ్యానికి వ్యూహాత్మక ఒప్పందం






మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి విద్యార్థులకు గ్లోబల్ కెరియర్ అవకాశాలను సృష్టించడంలో ఒప్పందం కీలక పాత్ర పోషించనుందని ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం, గ్రాంట్ థారంటన్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల దొంతాన్ పల్లి వద్ద గల ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఒక డీమ్డ్ విశ్వవిద్యాలయం గ్రాంట్ థారంటన్ ఎడ్యుకేషన్ తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం యొక్క విద్యా విశిష్టత, పరిశ్రమతో సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకున్న కీలకమైన ముందడుగని పేర్కొన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ-విద్యా పరస్పర సహకారాన్ని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు జ్ఞాన మార్పిడి, అనుభవపూర్వక విద్యనందించడం, ఉద్యోగోన్ముఖ అభివృద్ధికి దోహదపడే విధంగా రూపొందించబడింది.ఈ ఒప్పందం ప్రకారం, రెండు సంస్థలు కలసి అనేక కార్యక్రమాలను అమలు చేయనున్నాయి. వీటిలో పరిశ్రమ నిపుణుల అతిథి ఉపన్యాసాలు, శిక్షణ (ఇంటర్న్‌షిప్) అవకాశాలు, సంయుక్త కోర్సులు, ప్రొఫెషనల్ అభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధనలపై కలిసికట్టుగా పని చేయడం వంటివి ఉంటాయి. వీటి ప్రధాన లక్ష్యం విద్యా, పరిశ్రమల మధ్య ఉన్న ఖాళీని తగ్గించడం, విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, సమకాలీన పరిశ్రమ అవగాహన కల్పించడం. ఈ ఒప్పందాన్ని గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ఎల్ పి తరఫున ప్రదీప్ పాండే (పార్ట్నర్) డా. వినయ్ కుమార్ ( మేనేజర్ %-% యూనివర్శిటీ రిలేషన్స్) లు, ఇక్ఫాయ్ తరఫున రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి కలిసి అధికారికంగా సంతకం చేశారు.ఈ భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేస్తూ, విద్యార్థులను నైపుణ్యాలతో తీర్చిదిద్దడం, కొత్త ఆవిష్కరణలకు అవకాశం కల్పించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం మరియు ప్రొఫెషనల్ ప్రావీణ్యాన్ని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రొ. ఎల్.ఎస్. గణేష్, ప్రొ. ఓఆర్ఎస్ రావు, డా. సి. పద్మావతి, డా. ఎస్. వేణుగోపాల్, డా. సంజయ్ ఫులోరియా, డా. డి. సతీష్, డా. శైలజన్, ప్రొ. సింధుజా, డా. సీతమ్మ, డా. సరవణన్, ఆర్కిటెక్ట్ మునవార్ పాషా, డా. దామోదర్ రెడ్డి, ప్రొ. అక్బర్ ఖాన్, డా. సంజిబ్ దత్తా, డా. రాజ్యలక్ష్మి, డా. ముకేశ్ కుమార్ మిశ్రా, డా. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకత్వం ఆగ్రహం

## అరెస్టయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్



షాద్ నగర్, జులై 31 (మన సాక్షి గొంతుక)రాష్ట్రవ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి నేతలపై పోలీసులు చేపట్టిన అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు ముడవత్ రాంబల్ నాయక్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇప్పటికే పట్టాలు ఇచ్చిన అటవీ భూములు మరియు అసైన్డ్ భూములకు బ్యాంకుల ద్వారా క్రాప్ లోన్లు మంజూరు చేయాలని సమితి డిమాండ్ చేస్తోంది. ఈ అంశాలపై గాంధీ భవన్ వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి ముందే రాష్ట్రవ్యాప్తంగా తమ నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని మింగేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రశ్నించే గొంతులను నొక్కిపెట్టడం ప్రజా పాలన కాదు%ొ% ఇది రాక్షస పాలనలా అనిపిస్తోంది" అని రాంబల్ నాయక్ మండిపడ్డారు.లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్లు: లంబాడి జాతికి మంత్రి పదవి ఇవ్వాలి గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, గురుకులాల్లో నాణ్యమైన భోజనాలు కల్పించాలి రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలిరాష్ట్రవ్యాప్తంగా తమ వేలాది మంది కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని, వారిని బేషరతుగా విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని సమితి హెచ్చరించింది.



# కొండగట్టు లో ముగిసిన శ్రావణ సప్తాహాలు ఉత్సవాలు



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం కొండగట్టు-ముత్యంపేట శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం శ్రావణ సప్తాహాల ఉత్సవాల సందర్భంగా చివరి రోజు ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశ స్థాపనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆలయ అర్చకులు, వేద పారాయణదారులు, కార్యనిర్వహణాధికారి టి.శ్రీకాంతా రావు, ఆలయ పర్యవేక్షలు డి.సునిల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి. హరిహరనాథ్, దేవాలయ ఇన్స్పెక్టర్ బి.ఉమామహేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# జనహిత పాదయాత్రలో పాల్గొన్న పాండురంగారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వికారాబాద్ జిల్లా పరగి నియోజకవర్గంలో ప్రారంభించిన జనహిత పాదయాత్ర లో మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సభావట్ గణేష్ నాయక్,కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, వుండల బాబూరావు, ఎగ్గిడి కృష్ణ మహేందర్ తదితరాలు పాల్గొన్నారు.




# 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంబాల ముత్తమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్తమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సహాయం చేసిన రాజునాయక్ కు ముత్తమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, సీనియర్ నాయకులు, గుండ్రపల్లి బుగ్గరాములు,కొంగరి బిక్షపతి, యంజాల యాదయ్య, మూలి రాజు, మూలి ఎలీషా, యంజాల వెంకటేష్,మూలి అనిల్, గుండ్రపల్లి అరుణ్, మూలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యాలక్ష్మికి స్వేరోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేయూత..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 31 హైదరాబాద్ పేదింటి విద్య కుసుమం కు స్వేరోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేయూత ఇచ్చారు,ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన మారేపల్లి రేణు స్వేరో తల్లిదండ్రులు ప్రైవేటు సంస్థల చిరు ఉద్యోగం చేస్తున్నారు, రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో రేణు ప్రభుత్వ పాఠశాలలో చదువుది, ఆమె చురుకైన అమ్మాయి పెద్ద చదువులు చదువుకోవాలని ఆశతో ఉండేది కానీ వారి ఇంట్లో స్థితిగతులను గమనించిన లక్ష్మీదేవి పేట గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోట్ల సాంబయ్య రేనును గురుకులంలో సీటు వచ్చేలా తర్ఫీదు ఇచ్చి అనంతరం ప్రవేశ పరీక్ష రాయించి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివించాడు, అదేవిధంగా ఇంటర్మీడియట్ ను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హైదరాబాద్ గౌలిదెడ్డిలో బైపిసి కోర్స్ తీసుకొని చదువుంది, అదే సంవత్సరంలో జరిగిన నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి భూపాల్ పల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో డాక్టర్ సీటు రేణు సంపాదించారు, పై చదువుల కొరకు ఆర్థిక భారంతో విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబాన్ని పోషించలేక సతమతమవుతున్నరు,మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో సంస్థ స్థాపించి ఉందని గుర్తించిన,స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ ఉమ్మడి జిల్లా శాఖ నాయకులు బొచ్చు రాజు స్వేరో నాయకులు,ఈ రేణు విద్యార్థిని విషయం ఆయన దృష్టికి రావడం జరిగింది,వెంటనే బొచ్చు రాజు తన స్వేరోస్ ఇంటర్నేషనల్ నాయకులకు ఇట్టి విషయం తెలియపరచగా వెంటనే స్పందించిన స్వేరో నాయకులు రేణుకు రూ 21వేలు ఆర్థిక సహాయం అందించారు,భూపాల్ పల్లి జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్ సమక్షంలో బుధవారం అందజేశారు, చేయూతకు సహకరించిన వారిలో శనిగరపు రాజేంద్రప్రసాద్ స్వేరో,ఒంటేరు చక్రి పోతుగంటి అర్జున్ స్వేరో,స్టూడెంట్ ఆర్గనైజేషన్ తిక్క విజయ్ స్వేరో,ఎస్.ఎస్. యు, దాసరి శివ శంకర్ స్వేరో, కోడెపాక సనత్,సచిన్,మట్టే ఆనంద్,తిక్క దినేష్,తిరుపతి, ప్రవీణ్, రాజవేణు, చాంద్,అనిల్,ఆకుల క్రిష్ణ తదితరులు కలసి స్వేరోస్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత సహకారం అందించారు.స్వేరో యూనిట్ వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన అమ్మాయిలు కానీ అబ్బాయిలు కానీ వారు ఆర్థిక స్థితిలో పై చదువుల కొరకు ముందుకు వెళ్లలేని స్థితిలో ఉన్నప్పుడు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు,మారేపల్లి రేణుకు డాక్టర్ పట్టా అందుకునే వరకు విద్యార్థినికి ఆయ్యే ఖర్చులకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలని, ఇలాగే దాతలు ముందుకు రావాలని స్వేరోస్ ఇంటర్నేషనల్ శాఖ నాయకులు బొచ్చు రాజు, అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,స్వచ్ఛంద సంస్థ వారికి విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భంగా విద్య కుసుమకు సహకరించిన స్వేరోస్ ఇంటర్నేషనల్ శాఖ నాయకులను భూపాల్ పల్లి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అభినందించారు.



టీపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా

## కలిసిన జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యుడు మధు యాష్కీ గౌడ్ ని నగరంలోని ఆయన నివాసంలో గురువారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతిభీమ్ భరత్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ కమిటీలు వేయాలని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మధుయాష్కి సూచించినట్టు తెలియజేశారు.




## సరైన సమయానికి రాని అధికారులు

### ట్రాన్స్ పోర్ట్ షీట్ లో ఆలసత్వం...

మేడిపల్లి/మన సాక్షి గొంతుకమేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ ఆర్టిఏ ఆఫీసులో ట్రాన్స్ పోర్ట్, నాన్ ట్రాన్స్ పోర్ట్ పనుల్లో జాప్యం జరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఆర్టిఏ అధికారుల అలసత్వం వల్ల ట్రాన్స్ పోర్ట్ వాహనాలు రోడ్లమీద తిరగడం సమస్యగా మారిందని... రోడ్ల మీద ప్రయాణం చేస్తే ట్రాఫిక్ అధికారులు చాలను విధిస్తున్నారని తెలిపారు. కొంతమంది వాహనదారులు అధికారులను ప్రశ్నించగా...మా ఆఫీసులో ఆర్టీవో లేదు ఇన్చార్జి ఆర్టీవో గా మేడ్చల్ డిటిఓ రఘునందన్ గౌడ్ నియమించారని అందువల్ల పనిలో జాప్యం జరుగుతుందని అన్నారు అని తెలుస్తుంది. ప్రభుత్వ ఆఫీసు ప్రైవేట్ ఆఫీసుల్లాగా గేట్లు బంద్ చేసుకొని లోపలికి వెళ్ళొద్దని సెక్యూరిటీ గార్డ్సుఆంక్షలు విధిస్తున్నారు. గత జూన్ మాసంలో ఏసీబి అధికారులు సోదాలు చేయడం వల్ల అధికారులకు చేతి వాటం జరగడం లేదని పనుల్లో జాప్యం జరుగుతుందని కూడా తెలుస్తుంది. వాహనదారుని డ్రైవింగ్ టెస్ట్ అయిపోయిన రోజు కాని మరుసటి మరుసటి రోజు కా నీ డ్రైవింగ్ లైసెన్స్,వాహన రికార్డు సర్టిఫికెట్ ( ఆర్ సి) పోస్టులో పంపించాల్సి ఉంటుంది. కానీ ఏ రోజు పనులు ఆరోజు పూర్తి కాకుండా పనుల్లో జాప్యం జరుగుతుందని తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉప్పల్ ఆర్టీఏ ఆఫీస్ యందు దృష్టి పెట్టి ఆర్టీఏ అధికారిని నియమించాలని ప్రజా పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలను ఇబ్బందులు గురి చేయకుండా తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఉత్సాహంగా సాగిన కాంగ్రెస్ ఛలో పరిగి పాదయాత్ర

శంషాబాద్, జూలై 31(మన సాక్షి గొంతుక)కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా ఛలో పరిగి కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. "పథం%ౌ% పథం కలుపుదాం %-% సైన్యమై కదం తొక్కుదాం" అనే నినాదాలతో నేతలు ప్రజల మధ్య పాదయాత్ర నిర్వహించారు.ఈ యాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అప్‌ప జంక్షన్ వద్ద ఘన స్వాగతం లభించింది.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల నరసింహా రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలెపల్లి నరేందర్, బండ్లగూడ మేహర్ ప్రేమ గౌడ్, నర్సింగ్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు పాపిరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్, బి బ్లాక్ అధ్యక్షుడు కాలేదు నాగేందర్ రెడ్డి, యువకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ హరికృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, తాజుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ దుర్గేష్, లింగం యాదవ్, గణేష్ నాయక్, మహిళా నాయకులు, ఎంపీటీసీ అశోక్, రమాదేవి, రవీందర్ నాయక్, డైరెక్టర్లు ప్రేమ్, మల్లేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, లక్ష్మణ్, విష్ణు, రఘు, బిర్లా కృష్ణ, గజ్జల కృష్ణ, యాదగిరి, గౌస్, విగ్నేష్, చందు యాదవ్, సంజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు."ప్రజల వద్దకు కాంగ్రెస్ చేరుకుని, రాష్ట్రంలో సంక్షేమ పథకాల జెండాను ఎగరవేయడమే మా లక్ష్యం" అని నేతలు నినాదాలు చేశారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమతంగా ఉండాలి

### చంద్రు తండా లో పర్యటించిన డిఎం అండ్ హెచ్ఓ కళావతి భాయ్

తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దాని ద్వారా డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలని అరికట్టవచ్చుని ఖమ్మం డి. హెచ్.ఓ కళావతి అన్నారు. మండలంలో .డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో డిఎం హెచ్.ఓ. మండల పరిధిలోని చంద్రు తండా గ్రామాన్ని గురువారం సందర్శించారు. అనంతరం.గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు.ఈ సందర్భంగా సుబ్లేడ్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర నుంచి ప్రజలకు అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు%ౌ% జ్వరంతో బాధపడుతున్న వారందరికీ రక్త నమూనాలు సేకరించాలని అలాగే గ్రామంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకుల క్లోరినేషన్, వాటర్ లీకేజీలను సమీక్షించాలని,వర్షాకాలంలో ప్రజలు కాచి,వడకట్టి చల్లార్చిన నీటినే సేవించాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గ , డాక్టర్ బి.వసుంధర , ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ , వెంకటరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## సాంబశివరావుకు శంషాబాద్‌లో స్వాగతం

శంషాబాద్, జూలై 31మన సాక్షి గొంతుక ప్రతినిది)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం శంషాబాద్‌లోని ఓ హొటల్‌లో జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కొత్తగూడెం కూనంనేని సాంబశివరావుకు మండల కార్యదర్శి నర్రగిరి గిరి బోకే అందించి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ, ఆగస్టు 2న మొయినాబాద్‌లో జరుగనున్న రంగారెడ్డి జిల్లా సిపిఐ 17వ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు శంషాబాద్ మండలం సహా వివిధ మండలాల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.మహాసభ ఏర్పాట్లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కార్యవర్గం ప్రకటించింది.



## మృతురాలి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం

### బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంబాల ముత్తమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి.తన మానవత భావాన్ని చాటుతూ మృతురాలి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు బండి అలెగ్జాండర్, తెలగమళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సునీత మహేందర్ రెడ్డి



జులై 31 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పిఎస్ ఫంక్షన్ హాల్ లో కొరిటికల్ గ్రామానికి చెందిన మోటె అయిలయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, కోరే వెంకన్న, కాలే మల్లేష్, యాస కవిత, కట్టెకోల సత్తయ్య, ఎలిమినేటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు,



## మంత్రుల పర్యటనకు పగడ్బందీగా సన్నాద్ధం
# చేస్తున్న- అంతర్గాం పోలీస్ శాఖ

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని/పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల మూడవ తేదీన అంతర్గాం మండలంకు మంత్రుల పర్యటన ఉన్న సందర్భంగా అధికారులు గానీ స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గాని పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు గాని వీరెవ్వరికీ సంబంధం లేకుండా అంతర్గాం పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని అంతర్గా మండల కేంద్రంలో పర్యటించనున్న మంత్రుల సభ విజయవంతం కావడం కోసం జనాలకు ఇబ్బంది కలగకుండా అంతర్గాం పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని జనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ ప్లేస్ లు ఎక్కడ అయితే ఖాళీ స్థలాలు ఉన్నాయో అక్కడ ఫారిన్ ప్లేసులు ఏర్పాటు చేయడానికి పిచ్చి మొక్కలను తొలగించడానికి వారి సొంతంగా బ్లేడు ట్రాక్టర్ పెట్టి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన అంతర్గాం మండల కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించడానికి విచ్చేస్తున్నటువంటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంబంధిత అధికార మంత్రులు రావడంతో నియోజకవర్గం లోని ప్రజలు వేలాది సంఖ్యలో రావడం జరుగుతుందని తెలుసుకొని ప్రజలకు కూర్చోవడానికి గాని బండ్లు గాని ఇతర వెహికల్స్ పెట్టుకోవడానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అంతర్గాం పోలీస్ శాఖ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఆదివాసి హక్కుల కొరకు పోరాడిన
# వ్యక్తీ పుణెం లింగన్న

తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక ప్రతిఘటన పోరాటయోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అజ్ఞాత దళ కమాండర్. పూణెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో లింగన్నకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మండల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ లింగన్న తన యవ్వన జీవితం మొత్తం ఆదివాసి హక్కుల కొరకు పోడు సాగుదారుల కొరకు దున్నేవాడికే భూమి దక్కాలని నిరంతరం పోరాటం చేసి రాజ్యం చేత హత్యగావించబడి నేటికి ఆరు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ లింగన్నకు ఘనంగా నివాళు లర్పిచారు. లింగన్న నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు పని చేశారు. దోపిడీ పీడన అణిచివేత లేని సమాజం కొరకు అడవులను అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిలబడి ఉద్యమాన్ని నడిపించినవాడు. లింగన్నను 2019 జూలై 31న కేసీఆర్ ప్రభుత్వం కర్కషంగా భూటకపు ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఎన్కౌంటర్లు మొత్తం బూటకమేనని నక్సలైట్లను ఏరి పారేస్తామని ఒకపక్క మతోన్మాదాన్ని తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల పేరుతోనే అడవులను జల్లెడ పట్టడం ! మరోపక్క 2026 మార్చి వరకు నక్సలైట్లును ఏరిపారెతెస్తామని చెప్పి అమిత్ షా ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని భూమి ఉన్నంతకాలం ప్రశ్నించే తత్వం మిగిలిపోతుందని నక్సలిజాన్ని అంతమందించడం ఎవరి తరం కాదని వారు అన్నారు. లింగన్న ఆశయాలు వారు అందించిన రాజకీయాలు నేటి యువతరానికి ఆదర్శంగా ఉన్నాయని ఆశయ సాధనలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ముందుకు సాగుతున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్,బింగి శ్రీను, సకినాల వెంకన్న,రామకృష్ణ, సంజీవ,ఎన్నబోయిన ఉప్పయ్య, తదితరులు పాల్గొన్నారు



# శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపండి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఓడీఎఫ్) పరిశ్రమల సంఘం నేతలు ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వీరన్న సోమన్నను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాట్లాడుతూ శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైలు ఆపే విధంగా కృషి చేస్తానని, కేంద్ర మంత్రి తెలిపినట్లు తెలియజేశారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ పరిధిలోని ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, ప్రజలు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతికి
# పుట్టినరోజు శుభాకాంక్షలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గచ్చిబౌలిలో శుభాకాంక్షలు తెలిపారు

హైదరాబాద్, జూలై 31(మన సాక్షి గొంతుక)సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి జన్మదినం సందర్భంగా, షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గచ్చిబౌలిలోని ప్రధాన కార్యాలయంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, సీపీ అవినాష్ మహంతి రాష్ట్ర ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని పేర్కొని, ఆయురారోగ్యాలతో విజయవంతమైన జీవితం సాగించాలని ఆకాంక్షించారు.



# వి. హెచ్. ఆర్. ఫౌండేషన్ ద్వారా భాధిత కుటుంబం కు యాభై వేయిల చెక్కు పంపిణి

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం కార్పొరేషన్.వ్యాల హరీష్ రెడ్డి ఆత్మీయ ప్రజా యాత్ర...లి బి. ఆర్. ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుని ఆత్మీయ పలకరింపులి బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్త కుటుంబనికి యాభై వేయిల చెక్కు అందజేత... రామగుండం నియోజకవర్గం 40వ డివిజన్ పరిధిలో, స్థానిక డివిజన్ ప్రజలను కలుసుకుంటూ వారి యోగక్షేమాలు తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి, అదేవిధంగా సంవత్సరం క్రితం అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్ పటేల్ కుటుంబ సభ్యులకు వారి చిన్నారుల చదువుకు అయ్యే ఖర్చును పదవ తరగతి వరకు విహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున భరిస్తామని హరీష్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది, అన్నట్టుగానే అమెరికా నుంచి వచ్చిన హరీష్ రెడ్డి బండారి సంతోష్ ఫ్యామిలీని కలుసుకొని వారి యోగక్షేమాలు అడిగి పిల్లలకు చదువుకు కావలసిన మొత్తాన్ని ఈ సంవత్సరానికి కావాల్సిన మొత్తాన్ని యాభై వేల రూపాయలను వారికి చెక్కు ద్వారా అందజేయడం జరిగింది.



## మంచాల ప్రభుత్వ పాఠశాల కళాశాలను
# సందర్శించిన ఆకునూరి మురళి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలను విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గురువారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి, తరగతి గదులను, మౌలిక వసతులను, సదుపాయాలని కల్పిస్తామని తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యులు జోష్ణ, పద్మజ, నోడల్ ఆఫీసర్ కిషన్, ఆర్కిటెక్చర్, ఇంజనీర్లు, కాలేజీ ప్రిన్సిపాల్ తిరుపతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఝాన్సీ, రూబియాన, విద్య కమిటీ సభ్యులు అశ్వాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో
# పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ డిపోలలో పనిచేసి గురువారం ఇబ్రహీంపట్నం డిపోలో తమ సర్వీస్ ని ముగించుకొన ఉద్యోగ విరమణ చేస్తున్న ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్, ఈదులకంటి జంగయ్య గౌడ్ ను శాలువా,బొకేలతో ఘనంగా సన్మానించిన టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉద్యోగాన్ని తమ దైవ కార్యంగా భావిస్తూ ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తూ, ఆరోగ్యపరంగా ఎన్ని సమస్యలు ఎదురవుతున్న నిరంతరం కష్టపడేవారు అన్నారు. ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ కార్మికులకు బాసటగా నిలిచారని, వారికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించి ధైర్యాన్నిచ్చిన కార్మిక యూనియన్ లీడర్ గా ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన సర్వీస్ లో ఉన్నన్ని రోజులు డిపో అధ్యక్షులుగా కొనసాగడం గర్వించదగ్గ విషయం అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సరికొత్త జీవితంలో అడుగుపెడుతూ నిరంతరం ప్రజాసేవలో కార్మికులకు అండగా ఉండాలని వారికి దేవుడు శక్తిసామర్థ్యాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## బిజెపి మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైష్ణవి గార్డెన్ లో ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గల గ్రామాల బీజేపీ నాయకులకు మండల బాధ్యత నియామక పత్రం అందించారు.ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలకు సముచిత స్థానం కల్పించడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాధ్యతలు తీసుకున్నటువంటి ప్రతి నాయకునికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దొండ రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి గణేష్, మాజీ మండల అధ్యక్షులు దండే శ్రీశైలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిజెపి అభ్యర్థులు బరిలో ఉంటారని తెలియజేస్తూ, మోడీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా రాష్ట్రంలో అమలయ్యే సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాలు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్ర లోన్లు తదితర పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే అని తెలియజేశారు.ఇబ్రహీంపట్నం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శులుగా కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి (చర్ల పటేల్ గూడా), గుండ్ల బాలశివుడు ( పోల్కంపల్లి), ఇబ్రహీంపట్నం బిజెపి ఉపాధ్యక్షులుగా పల్లపు రమేష్ ( కప్పాడు ), కర్రే బాలరాజు ( నాగన్ పల్లి), కాయల భవిత్ రెడ్డి( దండు మైలారం ), మారమోని శ్రీనివాస్ ( ఉప్పరిగూడెం ) ఇబ్రహీంపట్నం బిజెపి కార్యదర్శిగా దండే లలిత ( ఉప్పరిగూడ ), కొట్టాముల మహేందర్ ( ఎలిమినేడు ) గోదల రవీందర్ రెడ్డి ( నెరపెల్లి ), కానుగుల సంతోష్ ( రాయిపోల్)

ఇబ్రహీంపట్నం మండలం బిజెపి కోశాధికారిగా ముదిగొండ రాజు( పోచారం)కి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## కోటి రూపాయల నిధులతో తడి చెత్త పొడి
# చెత్త వేరు చేసే మిషన్ ఏర్పాటు

-ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పురపాలక డంపింగ్ యార్డ్ లో కోటి రూపాయల నిధులతో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే సీగ్రే గేషన్ మిషన్ ను గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మిషన్ ద్వారా ప్రతిరోజు సేకరించే తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను రీసైకిలింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం రావడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ డిఈ స్వర్ణ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సులో ఆర్ఎంపీ, పీఎంపీలందరూ పాల్గొనాలి...

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు...

మన సాక్షి గొంతుక/తొర్రూరు జులై 31. మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో ఆగస్టు 4న నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి పి.ఎం.పి అవగాహన సదస్సులో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హనుమంతు మాట్లాడుతూ.. తొర్రూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని లేనియెడల వారిపై సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న, తొర్రూరు మండల గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, ప్రధాన కార్యదర్శి మన్నెం వెంకన్న, కోశాధికారి గద్దల వెంకటేష్, ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, గౌరవ సలహాదారులు బైరి శంకరయ్య, కే విశ్వనాథం, బిక్షపతి, జంజీరాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.